క్లుప్తంగా

సచివాలయంలో తనిఖీలు


సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న తహసీల్దార్ కృష్ణలత

రేగిడి: గ్రామ సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని తహ సీల్దార్ ఐ.కృష్ణలత అన్నారు. మండలంలోని వెంకంపేట గ్రామ సచివాలయంలో మంగళవారం ఆమె తనిఖీలు నిర్వహించారు. సిబ్బంది హాజరుతో పాటు ఇతర రికార్డులను పరిశీలించారు. సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలు, వాటిలో ఎన్నింటిని పరిష్కరించారు, తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలపై వారు అందించే అర్జీలకు తక్షణం పరిష్కారం చూపాలని సూచించారు.

తాగునీటి బోర్లకు మరమ్మతులు


లక్ష్మీపురంలో బోరు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

రాజాం: మండలంలోని పలుగ్రామాల్లో తాగు నీటి బోర్లకు మంగళవారం మరమ్మతులు నిర్వ హించారు. తాగునీటి సమస్య ఉన్న గ్రామాల్లో బోర్లను పంచాయతీ నిధులతో బాగు చేయిస్తు న్నామని డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ జగన్మోహన రావు తెలిపారు. లక్ష్మీపురంలో స్పెషల్ డ్రైవ్ ద్వారా ఆ పంచాయతీ సర్పంచ్ కొర్ను ఈశ్వరరావు పర్యవేక్షణలో బోర్లు బాగుచేయించారు.

దోమల నివారణకు చర్యలు


దోమల మందు పిచికారీ చేస్తున్న సిబ్బంది

వంగర: మండల కేంద్రం దోమల నివారణకు సర్పంచ్ కనగల భార తి ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. మండల కేంద్రంలోని అన్ని వీధుల్లో మంగళవారం దోమల మందు పిచికారీ చేయించారు. ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశు భ్రత పాటించాలని, చెత్తను ఆరుబయట, వీధు ల్లో పారబోయవద్దని ప్రజలకు సర్పంచ్ సూచించారు.

క్లాప్ మిత్రలకు సత్కారం


క్లాప్‌మిత్రలను సత్కరిస్తున్న సర్పంచ్, గ్రామ పెద్దలు

బాడంగి: గ్రామాల్లో రోజూ చెత్తాచెదారం తొల గిస్తూ ప్రజారోగ్యానికి పాటుపడుతున్న క్లాప్ మిత్రల సేవలు వెలకట్టలేనివని భీమవరం గ్రామ సర్పంచ్ చప్ప తిరుపతినాయుడు, ఆ గ్రామ పెద్దలు అన్నారు. భీమవరం గ్రామ సచివాలయంలో సర్పంచ్ అధ్యక్షతన మంగళ వారం గ్రామసభ నిర్వహించారు. ఈసంద ర్భంగా సచివాల య పరిధిలో పని చేస్తున్న క్లాప్ మిత్రలను సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి బంగారుబాబు, విశ్రాంత ఉపాధ్యా యుడు చప్ప అప్పలనాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై అవగాహన


ర్యాలీచేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

బాడంగి: జీఎస్టీ 2.0లో భాగంగా వస్తు, సామ గ్రి, వాహనాలు, యంత్రాలు ఇతరత్రాతో పాటు విద్యారంగానికి సంబంధించిన పన్ను తగ్గింపులపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశా లలో విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ పీఓ సూర్య నారాయణ మంగళవారం అవగాహన కల్పిం చారు. జీఎస్టీ సంస్కరణలను, ఏయే వస్తువు లపై జీఎస్టీ తగ్గింది వివరించారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.

స్కౌట్స్, గైడ్స్ యూనిట్‌కు ఎంపిక


ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం సత్యనారాయణ, తదితరులు

బాడంగి: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో స్కౌట్స్,గైడ్స్ యూనిట్ కోసం విద్యార్థుల ఎంపిక ప్రక్రియను హెచ్ఎం దత్తి సత్య నారాయణ ఆధ్వర్యంలో మంగళ వారం చేప ట్టారు. 6 నుంచి 9వ తరగతి చదువుతున్న 64 మంది విద్యార్థులను ఎంపిక చేశామని స్కౌట్స్ మాస్టారు కొల్లి ఈశ్వరరావు, గైడ్స్ కెప్టెన్ కర్రి ఉమా మహేశ్వరి తెలిపారు. హెచ్ఎం మాట్లా డుతూ స్కౌట్స్, గైడ్స్ యూనిట్ పాఠశాలకు మంజూరవ్వడం గర్వకారణమని అన్నారు. ఎంపికైన విద్యార్థులకు త్వరలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు.

రింగురోడ్డు లేనట్టేనా..?

- రాజాంలో రింగు రోడ్డు నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన టీడీపీ కూటమి
- ఏడాదిన్నర కావస్తున్నా ప్రతిపాదనలు కూడా చేయని వైనం


రింగురోడ్డు హామీకి పరిమితమైన టిడ్కో కాలనీ రోడ్డు

రాజాం: నియోజకవర్గ కేంద్రం రాజాంలోని మెయిన్‌రోడ్డు ఒక్కటే నాలుగు ప్రధాన పట్టణాలకు అనుసంధానంగా ఉంది. నిత్యం వందలాది వాహ నాలు ఈ రోడ్డుమీదుగానే రాకపోకలు సాగిస్తుండ డంతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతుం డడంతో పాటు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ప్ర భుత్వ, ప్రైవేట్ సంస్థల ప్రధాన కార్యాలయాలు సైతం ప్రధాన రహదారిమీద ఉండడంతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడంలేదు. రింగు రోడ్డు నిర్మించడం ద్వారా ఈ సమస్యకు చెక్ పెట్టవ చ్చన్న చర్చ ఎప్పటి నుంచో నడుస్తోంది. ఇదే అంశా న్ని టీడీపీ కూటమి ఎన్నికల అస్త్రంగా ప్రజలపై ప్రయోగించింది. రాజాంలో రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని సార్వత్రిక ఎన్నికల ముందు టీడీపీ కూటమి తరఫున ప్రచారం చేసిన చంద్రబాబునా యుడు హామీ ఇచ్చారు.కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కోండ్రు మురళీమోహన్ సైతం రాజాంకు రింగు రోడ్డు అవసరమని, టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని ఊకదం పుడు ఉపన్యాసాలు ఇచ్చారు. రింగు రోడ్డు నిర్మించి ట్రాఫిక్ ఇబ్బందులు తప్పిస్తామని ఊదరగొట్టారు. కూటమి అధికారంలోకి రావడం, కోండ్రు మురళీ మోహన్ ఎమ్మెల్యే కావడం జరిగింది కానీ రింగు రోడ్డు పనుల ఊసే లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అనేక హామీలను గాల్లో కలిపేసినట్టే రిం గు రోడ్డు హామీని కూడా గాలికి వదిలేసినట్టు ఉం దని పట్టణ వాసులు చర్చించు కుంటున్నారు. ఈ ఏడాదిన్నర పాలనలో రింగు రోడ్డు కోసం కనీసం ప్రతిపాదనలు కూడా చేయలేదంటే వీరి చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతోంది.


పాలకొండరోడ్డులో ట్రాఫిక్ జామ్(ఫైల్)

అటకెక్కిన చెరువుగట్టు రోడ్డు

రాజాం ప్రధాన రహదారిలో డోలపేట నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు మల్లమ్మచెరువు గట్టును రోడ్డుగా మార్చేందుకు గత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాద నలు చేసింది. 800 మీటర్లు ఉండే ఈ రోడ్డు నిర్మాణం జరిగితే అంబేడ్కర్ జంక్షన్ నుంచి డోల పేట ప్రాంతాల మధ్య ట్రాఫిక్ ఇబ్బందులు తప్పేవి. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ రోడ్డు ప్రస్తావన పూర్తిగా కనమరుగైంది. కనీసం పాత రోడ్డును సైతం వినియోగంలో లేకుండా చేసేశారు. కొంతమంది బడాబాబులు ఇక్కడి చెరువు ఆక్రమణకు రోడ్డు అడ్డువచ్చే పరిస్థితి ఉండ డంతో ఈ రోడ్డు నిర్మాణం కాకుండా అడ్డుకుంటు న్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

నాలుగు ప్రధాన పట్టణాలకు ఒకటే రోడ్డు

రాజాం కేంద్రం నుంచి అటు శ్రీకాకుళం, ఇటు బొబ్బిలి, మరో వైపు చీపురుపల్లి, ఇంకో వైపు పాలకొండ ప్రాంతాలకు అనుసంధానంగా ఒకటే రహదారి ఉంది. ఈ రోడ్డు ద్వారానే ఆర్టీసీ ప్రైవేట్ బస్సులు, లారీలు, ట్రాక్టర్లు, ఆటోలు, ప్రైవేట్ వాహనాలు, ద్విచక్రవాహనాలు రవాణా చేస్తుంటాయి. రహదారి నిత్యం రద్దీగా ఉండడం తో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ట్రాఫిక్‌తో పాటు ప్రమాదాలను తగ్గించేందుకు కంచరాం సమీపంలోని టిడ్కో కాలనీ రోడ్డు మీదుగా బుచ్చింపేట వరకు మూడు కిలోమీటర్ల మేర రిం గు రోడ్డు నిర్మిస్తామని టీడీపీ కూటమి ఎన్నికల ముందు హామీ ఇచ్చింది. ఈ రింగు రోడ్డు ప్రతిపాదన గతం నుంచీ ఉంది. రింగురోడ్డుగా అభివృద్ధి చేయాల్సిన టిడ్కో కాలనీ మీదుగా ఉన్న రోడ్డు గతంలో పది అడుగుల వెడల్పుతో మాత్రమే ఉండేది.ఈ గ్రావెల్ రోడ్డును వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 30 అడుగులు చేసింది. ఈ రోడ్డును రింగురోడ్డుగా అభివృద్ధి చేస్తే భారీ వాహనాలు రాజాం పట్టణంలోకి రాకుండా ఈ మార్గంలో పాలకొండ, చీపురుపల్లి, బొబ్బిలి ప్రాంతాలకు అవలీలగా చేరుకుంటాయి.

ప్రతిపాదనలు చేయాల్సి ఉంది

రాజాంకు రింగు రోడ్డు నిర్మాణం కోసం ప్రతిపాదన లు చేయాల్సి ఉంది. టిడ్కో కాలనీ మీదుగా బీటీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. ప్రస్తు తానికి ఎలాంటి పురోగతి, కదలికలు లేవు.

– నాగభూషణరావు, ఆర్‌అండ్‌బీ ఏఈ

రింగురోడ్డు ఉండాలి



రాజాం పట్టణ వెలుపల రింగు రోడ్డు ఉంటే బాగుంటుంది. పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పుతాయి. ప్రయాణికులకు, వాహనచోదకులకు రవాణా కష్టాలు తగ్గుతాయి. టిడ్కో కాలనీ మీదుగా రింగురోడ్డు నిర్మాణం ప్రతిపాదనలు ఆచరణలోకి వస్తే బాగుంటుంది.

– పి.ఎస్.ఎన్.గుప్త, వ్యాపారవేత్త, రాజాం.

నిత్యం రద్దీ



రాజాం పట్టణంలో ప్రధాన రహ దారి ఒక్కటే ఉంది. వన్ వే ఆంక్షలు కూడా లేవు. ఉదయం 9 గంటలు, మధ్యాహ్నం 2 గంటలు, సాయంత్రం 5 గంటల సమ యంలో రద్దీగా ఉంటుంది. డోలపేట నుంచి బొబ్బిలి జంక్షన్‌కు రావాలంటే కనీసం 20 నిమిషాలు పడుతోం ది. అంబేడ్కర్ జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్ వంటివి లేవు. రింగురోడ్డు నిర్మాణం జరిగితే ఈ కష్టాలు తప్పుతాయి.

– ఉదయాన చంద్రినాయుడు, వన్నలి, రేగిడి మండలం.

తాగునీటి క్లోరినేషన్ ప్లాంట్ ప్రారంభం


క్లోరినేషన్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న గివె వెల్ సంస్థ ప్రతినిధులు

బొబ్బిలిరూరల్: మండలంలోని జగన్నాథపురం గ్రామానికి అమెరికాకు చెందిన గివె వెల్ స్వచ్ఛంద సేవాసంస్థ వారు అందించిన ఆటోమెటిక్ వాటర్ క్లోరినేషన్ మెషినరీ ప్లాంట్‌ను గ్రామంలోని వాటర్ ట్యాంకు వద్ద ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ ప్రతినిధి బొద్దల సత్యనారాయణ,ఎంపీటీసీ సభ్యుడు రౌతు తిరుపతిరావు మాట్లాడుతూ వాటర్ ట్యాంకుల్లో నీటితో కలిపి చేసే క్లోరినేషన్‌కు ఇది ప్రత్యామ్నాయ మని, పూర్తి ఆటోమెటిక్ సిస్టమ్ ద్వారా అవసరమై నంత మేరకు క్లోరినేషన్ జరుగుతుందని తెలిపారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేం దుకు సహకరించిన అమెరికాకు చెందిన గివె వెల్ స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధులకు వారు కృతజ్ఞత లు తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బం ది,గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలి


రేగిడిలో ఆశ వర్కర్లతో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సురేష్

రేగిడి: ఆశ వర్కర్ల వేతనాలను పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కె.సురేష్ ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా డే నేపథ్యంలో ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో రేగిడి, బూరాడ పీహెచ్‌సీల వద్ద ఆశ వర్కర్లతో మంగళవారం సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా సురేష్ మాట్లా డుతూ ఆశ వర్కర్లకు పనికి తగ్గ వేతనం అం దించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరీ చేయించుకుం టున్నాయని మండిప డ్డారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిం చాలని, ఉద్యోగ విరమణ చేసిన వారికి పిం ఛన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.త్రినాథ్ ఆశ వర్కర్ల యూనియన్ నాయకులు అమ్మాజమ్మ, అరుణకుమారి, సరస్వతి, రూప, పద్మ, తదిత రులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్లపై విరిగిపడ్డ చెట్లు


విద్యుత్ లైన్లపై విరిగిపడిన చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

బొబ్బిలి: పట్టణంలో సోమవారం వీచిన ఈదురు గాలులు, వర్షానికి పలు చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్‌లైన్లపై చెట్లు, చెట్ల కొమ్మ లు విరిగిపడటం తో వైర్లు తెగిపడ్డాయి. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. రాత్రి వేళ కొంతమేరకు మరమ్మ తులు చేసిన ఈపీ డీసీఎల్ అధికారులు, సిబ్బంది మంగళవారం మిగతా ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు చేశారు. పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్, మండ ల పరిషత్ కార్యాలయం, ఆర్‌అండ్‌బీ బం గ్లా, రైల్వే స్టేషన్ జంక్షన్‌లో ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకున్నట్టు ఈపీడీసీఎల్ ఏఈ సాంబశివ రావు తెలిపారు.


సంఘం వీధిలో ఇళ్ల మధ్య నిలిచిన వర్షపు నీరు

వర్షంతో ఇళ్ల మధ్య నీరు

సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి పట్టణం లోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. సంఘం వీధిలో పలువురి ఇళ్ల మధ్య నీరు నిలిచిపో యింది. మంగళవారం కూడా రామవరపు లక్ష్మణ, ఎల్లమ్మల ఇంటి చుట్టూ నీరు అలాగే ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీరు పోయే మార్గం లేక ఇబ్బందులు పడుతున్నామని, అధికారులు చొరవ తీసుకుని ఔట్‌లెట్‌లు తవ్విం చాలని కోరుతున్నారు.

అది న్యాయ వ్యవస్థపై దాడి


జేసీ రాజు

బొబ్బిలి: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడి చేయడం న్యాయ వ్యవస్థపై దాడి చేసి నట్టేనని రోటరీ క్లబ్ జిల్లా చైర్మన్ జేసీ రాజు అన్నారు. మంగళవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ సీజేఐపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు చెప్పారు. ఇటువం టి విద్వేష చర్యలకు మన దేశంలో చోటు లేద న్నారు. ప్రతీ భారతీయుడు ఈ ఘటనను ఖండిం చాలన్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై బూటు విసరడం సాధారణ విషయం కాదన్నారు. ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిం దితుడిని శిక్షించాలన్నారు. నిందితుడి వెనుక ఉన్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సీజేఐ కక్షపూరిత చర్యలు తీసుకోకుండా సంయమనం పాటించడం, శాంతి విలువలతో మానసిక ధృడత్వాన్ని ప్రదర్శిం చడం అభినందనీయమన్నారు. అయినప్పటికీ ఈ విషయాన్ని తీక్షణంగా పరిశీలించాలని పోలీసు వ్యవస్థ సుమోటోగా స్వీకరించాలన్నారు.


బొబ్బిలిరూరల్: కలవరాయిలో పూజలందుకుంటున్న నందీశ్వరుడు


రామభద్రపురం: రామభద్రపురంలోని కర్ణివీధిలో నందీశ్వరునికి పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా నందెన్న సంబరాలు

గౌరీ పౌర్ణమిని పురస్కరించుకుని బొబ్బిలి, రాజాం నియోజకవర్గాల్లో నందెన్న ఉత్స వాలు సోమవారం రాత్రి ఘనంగా ప్రారం భమయ్యాయి. బొబ్బిలి, రాజాం పట్టణాల తో పాటు ఆయా నియోజకవర్గాల్లోని పలుగ్రామాల్లో మేళతాళాలతో పార్వతీ, పర మేశ్వరుల విగ్రహాలను గద్దెల వద్ద కు తీసు కువచ్చి ప్రతిష్ఠించారు. మంగళవారం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. రాజాం పట్టణంలోని డోలపేట గ్రామంలో గౌరమ్మ వద్ద మహిళలు లలితాపారాయణం చేశారు. – సాక్షి నెట్‌వర్క్


బొబ్బిలి: బొబ్బిలి పట్టణంలోని చిక్కాల రెల్లివీధిలో ప్రతిష్ఠించిన పార్వతీ,పరమేశ్వరుల విగ్రహాలు


రామభద్రపురం: రామభద్రపురం మెయిన్‌రోడ్‌లో పూజలందుకుంటున్న నందీశ్వరుడు


రాజాం: డోలపేటలో గౌరమ్మ వద్ద లలితాపారాయణం చేస్తున్న మహిళలు

ఉపాధిపనుల గుర్తింపునకు గ్రామసభలు


ఆనవరం గ్రామసభలో మాట్లాడుతున్న ఏపీఓ సాయిరాం

బాడంగి: మండలంలో 2026–2027 ఆర్థిక సంవ త్సరంలో గ్రామాల్లో చేపట్టాల్సిన ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఉపాధి హామీ పథకం ఏపీఓ సాయిరాం తెలిపారు. మండలంలోని ఆనవరం, భీమవరం, బాడంగి తదితర పది గ్రామాల్లో ఉపాధి సిబ్బంది మంగళ వారం గ్రామసభలు నిర్వహించారు. ఆనవరం గ్రామసభకు హాజరైన ఏపీఓ మాట్లాడుతూ గ్రామా నికి, రైతులకు అవసరమైన పనులను గ్రామస్తులం తా సమష్టిగా ఎంపిక చేసుకోవాలని చెప్పారు. వేత నదారులకు పూర్తి పనిదినాలు కల్పించేలా పనులను గుర్తిస్తున్నామని తెలిపారు. పనులను గ్రామసభల్లో గుర్తిస్తే వాటికి అంచనావిలువలు సిద్ధం చేస్తామ న్నారు. గ్రామసభల వద్ద ఉపాధి వేతనదారులకు ఈకేవైసీ చేపట్టారు. సభల్లో ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, గ్రామపెద్దలు, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

కంటి ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం


రాజాం సిటీ: నేత్రదాతల కుటుంబీకులను సత్కరిస్తున్న వైద్యాధికారులు

రాజాం సిటీ: ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పట్టణంలోని ఆదర్శనగర్ అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి యు. కిరణ్‌కుమార్ అన్నారు. ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరిం చుకుని పీహెచ్‌సీ ఆవరణలో ప్రభావతి జాగృతి ట్రస్టు వ్యవస్థాప కులు, రొటేరియన్, ఆప్తాల మిక్ అధికారి ఎస్.వసంతరావు ఆధ్వర్యంలో మంగళ వారం అవగాహన కల్పించారు. ఈసందర్భం గా వైద్యాధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ కంటి ఆరోగ్యం కోసం ఎక్కువగా ఆకుకూరలు తినాలని చెప్పారు. కళ్ల సంరక్షణ జాగ్రత్తలను వివరించారు. ఇటీవల ఏ.సత్యనారాయణ, ఎస్.ఆదెమ్మ నేత్ర దానం చేయడంతో వారి కుటుంబ సభ్యులను సత్క రించారు. ఆప్తాలమిక్ అధికారి వసంతరావు మాట్లాడుతూ మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్ర దానం చేయడం ద్వారా మరో ఇద్దరికి చూపును ప్రసాదించవచ్చని చెప్పారు. బి.రంగనాథం, అడ్వ కేట్ ఆర్.ఈ.సీహెచ్.జయదేవ్, హెచ్‌వీ కళావతి, సిబ్బంది పాల్గొన్నారు.



తెర్లాం: మాట్లాడుతున్న డాక్టర్ వంశీకృష్ణ

తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

తెర్లాం: ప్రతి ఒక్కరూ తమ తరచూ కంటి పరీక్షలు చేయించుకోవాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి పెద్దింటి వంశీకృష్ణ అన్నా రు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ సం యుక్తంగా స్థానిక పీహెచ్‌సీ ఆవరణలో మంగళ వారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఆప్తాల మిక్ అధికారి ఎస్.వసంతరావు పలువురికి కంటి పరీక్షలు చేశారు. అనంతరం కంటి ఆరోగ్యంపై అవ గాహన కల్పించారు. డాక్టర్ రెడ్డి స్వాతి, సీహెచ్ఓ భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఆదాయ వనరులను గుర్తించాలి


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ భాస్కరరావు

బొబ్బిలిరూరల్: గ్రామాభివృద్ధి కోసం అవసరమైన ఆదాయాన్ని సమకూర్చుకునేందుకు వనరులను గుర్తించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ అల్లు భాస్కరరావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాల యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు పంచాయతీ ఓఎస్ఆర్(ఓన్ సోర్స్ రెవె న్యూ)పై మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అవ సరమైన ప్రణాళికలను సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా రూపొందించాలని, వాటిని అమలు చేసేందుకు సమన్వయంతో పనిచే యాలన్నారు. ఔత్సాహిక వ్యాపారులను గుర్తించి వారిని గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని వివరించారు. ఆదాయ వనరుల గుర్తింపుపై మాస్టర్ ట్రైనీలు గణేష్,గణపతి శిక్షణ ఇచ్చారు.

వరిలో తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి


తెర్లాం:ఎం.ఆర్ అగ్రహారంలో మాట్లాడుతున్న ఏడీఏ మధుసూదనరావు

తెర్లాం: వరి పంటను ఆశించే తెగుళ్లపై రైతులు అప్ర మత్తంగా ఉండాలని బొబ్బిలి ఏడీఏ మధుసూ దన రావు అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం లో భాగంగా మండలంలోని ఎం.ఆర్.అగ్రహారం రైతు సేవా కేంద్రంలో ఏఓ బి.శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో రైతులతో మంగళవారం సమావేశం నిర్వ హించారు. వరి పంటను ఆశించే తెగుళ్ల నివారణకు పిచికారీ చేయాల్సిన పురుగు మందుల గురించి ఏడీఏ వివరించారు. తెగుళ్లు, చీడపీడల నియంత్ర ణకు పొలంగట్లపై కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు. సాగు సంబంధిత సల హాలు, సూచనల కోసం రైతు సేవా కేంద్రాల్లోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదిం చాలని చెప్పారు. స్థానిక నాయకులు ఎల్.వెంకట రావు, తదితరులు పాల్గొన్నారు.


బొబ్బిలిరూరల్: కాశీందొరవలసలో పత్తి రైతులకు సూచనలు చేస్తున్న ఏడీఏ శ్యామసుందర్

పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

బొబ్బిలిరూరల్: మండలంలో కాశీందొరవలస గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా రైతులకు పత్తిపంటలో చేపట్టాల్సిన సస్యరక్ష ణ చర్యలపై ఏడీఏ మజ్జి శ్యామసుందర్ అవగాహన కల్పించారు. అకాల వర్షాల కారణంగా పత్తి పంట పొలాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల పంట దెబ్బతినే అవ కాశం ఉందని, వెంటనే పొలాల్లోని నీటిని బయటకు తరలించేలా చూసు కోవాలని చెప్పారు. నీటని తొలగిం చిన తర్వాత ఎకరానికి 50 కిలోల పొటాషియం ఎరువు చల్లాలని సూచించా రు.కాయ రంగుమారితే నివార ణకు మెగ్నీషియం సల్ఫేట్, బోరాన్ కలిసి ఉన్న ఫోర్ అనే మందును లీటరు నీటికి ఐదు గ్రాములు కలిపి పిచికారీ చేయాలని చెప్పారు. వీఏఏ సీహెచ్.అప్పల నాయుడు పాల్గొన్నారు.